Registered No. HSE/49. [Price : Rs.3.00 Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 44] AMARAVATI, THURSDAY, 12th DECEMBER, 2019.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 12th December, 2019.

## L. A. BILL No. 44 of 2019.

**A BILL TO CONSTITUTE THE ANDHRA PRADESH STATE COMMISSION FOR SCHEDULED CASTES TO SAFEGAURD THE INTERESTS OF THE SCHEDULED CASTES IN THE STATE AND FOR MATTERS CONNECTED THEREWITH AND INCIDENTAL THERETO.**

Whereas Article 338 of the Constitution of India was amended by the 65th Amendment Act, 1990 to provide for the setting up of the National Commission for Scheduled Castes and Scheduled Tribes.

Whereas the Andhra Pradesh State Commission for Scheduled Castes and Scheduled Tribes Act, 2003 received the assent of the President of India on 25th May, 2003 and was brought into force with effect on and from 3rd June, 2003.

Whereas the Constitution 89th Amendment Act, 2003 inserted new Article 338A in the Constitution of India, which provides for setting up a separate National Commission for the Scheduled Tribes in addition to the National Commission for the Scheduled Castes;

Now, therefore, the State Government intends to constitute a separate commission for the Scheduled Castes in consonance with Article 338 of the Constitution and a separate commission for the Scheduled Tribes in consonance with Article 338A of the Constitution by repealing the Andhra Pradesh State Commission for Scheduled Castes and Scheduled Tribes Act, 2003.

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the seventieth year of the Republic of India as follows :-

## CHAPTER - I
## PRELIMINARY

Short title, extent, commencement and application.

1. (1) This Act may be called the Andhra Pradesh State Commission for Scheduled Castes Act, 2019.

(2) It shall extend to the whole of the State of Andhra Pradesh.

(3) It shall come into force on such date as the State Government may, by notification, in the Andhra Pradesh Gazette, appoint.

Definitions.

2. In this Act, unless the context otherwise requires:-

(a) "Chairman" means the Chairman of the Andhra Pradesh State Commission for Scheduled Castes appointed under section 5;

(b) "Commission" means the Andhra Pradesh State Commission for Scheduled Castes constituted under section 3;

(c) "Civil Rights" means any right, accruing to a person by reason of the abolition of untouchability by article 17 of the Constitution of India;

(d) "Disabilities" means those provided in article 15 (2) of the Constitution of India;

(e) "Government" means the Government of Andhra Pradesh;

(f) "Notification" means a notification published in the Andhra Pradesh Gazette and the word "notified" shall be construed accordingly;

(g) "Prescribed" means prescribed by rules made by the Government under this Act;

(h) "Scheduled Castes" shall have the meanings assigned to them under clause (24) of Article 366 of the Constitution of India.

## CHAPTER - II
## ANDHRA PRADESH STATE COMMISSION FOR SCHEDULED CASTES

Constitution of the Andhra Pradesh State Commission for Scheduled Castes

3. (1) The Government may, by notification, constitute a body to be known as the Andhra Pradesh State Commission for Scheduled Castes to exercise the powers conferred on, and to perform functions assigned to it under the Act.

(2) The Commission shall be a body corporate having perpetual succession and a common seal, with power, subject to the provisions of this Act and rules made thereunder, to acquire, hold and dispose of property and to enter into contracts and shall in the said name sue and be sued.

(3) The Head quarters of the Commission shall be at Vijayawada/Amaravati and the Government may, by notification, specify such other place to be the Headquarters of the Commission as may be necessary from time to time.

4 (1) The Commission shall consist of the following members: - Composition of the Commission.

(a) A Chairman who shall be an eminent person belonging to Scheduled Caste to be appointed by the Government; and

(b) not more than five members to be appointed by the Government from amongst persons of ability, integrity and having outstanding record of selfless service to the cause of justice for the Scheduled Castes and belonging to Scheduled Castes out of which one member shall be woman.

5 (1) The Commission shall hold ordinary meetings at such places and at such intervals as may be prescribed and meetings may be convened by the Chairman at any time for the transaction of any urgent business. Meetings of the Commission.

(2) Number of Members necessary to constitute a quorum of meeting and the procedure to be followed therein shall be such as may be prescribed.

(3) The Secretary shall convene the meetings of the Commission from time to time.

6. (1) The Chairman or the Members shall, unless otherwise disqualified for continuing as such under the rules, hold office for a term of three years from the date he/she assumes office or until he/she attains the age of sixty five years, whichever is earlier and shall be eligible for re-appointment for a second term only. Term of Office and conditions of service of Chairman and Member

(2) The Chairman or a Member may by writing under his/her hand addressed to the Government resign from the office, but he shall continue in office till his/her resignation is accepted by the Government or his /her successor is appointed.

(3) The successors so appointed under sub-section (2) shall hold office for the remainder of the term of his/her predecessor or until he/she attains the age of sixty five years, whichever is earlier.

(4) The Government may remove a person from the office of Member, if that person,-

(a) becomes an un-discharged insolvent;

(b) is convicted and sentenced to imprisonment for an offence which in the opinion of the Government involves moral turpitude;

(c) becomes of unsound mind and stands so declared by a competent court;

(d) refuses to act or becomes incapable of acting;

(e) without obtaining leave of absence from the Commission, absents himself from three consecutive meetings of the Commission

(f) has in the opinion of the Government, so abused the position of the Member as to render that person's continuance in office detrimental to the interest of Scheduled Castes in the State or the public interest;

Provided that no person shall be removed under this clause until that person has been given an opportunity of being heard in the matter.

Appointment of Officers and other employees of the Commission.

7. (1) The Government may appoint the Secretary who shall be an officer of the Government not below the rank of Joint Secretary to Government and such other officers and employees as may be necessary for the efficient performance of the functions of the Commission.

(2) The salaries and allowances payable to and other terms and conditions of service of the Secretary, Officers and other employees appointed for the purpose of the Commission shall be such as may be prescribed.

(3) The Secretary shall be the Chief Executive Officer of the Commission and shall exercise such powers and perform such functions as may be prescribed.

Salaries and allowances to be paid out of grants.

8. The salaries and allowances payable to the Chairman and members should be commensurate to the status and dignity of the office and the administrative expenses including salaries, allowances and pensions, payable to the officers and other employees referred to in section 7 shall be paid out of the grants referred to in sub-section (1) of section 15.

Vacancies etc., not to invalidate proceedings of the Commission.

9. No act or proceedings of the Commission shall be invalid on the ground merely of the existence of any vacancy or defect in the constitution of the Commission.

Procedure to be regulated by the Commission.

10. (1) The Commission shall meet as and when necessary at such time and place as the Chairman may think fit.

(2) The Commission shall regulate its own procedure.

(3) All orders and decisions of the Commission shall be authenticated by the signature of the Secretary or any other officer of the Commission authorised by the Secretary in this behalf.

## CHAPTER - III
## POWERS AND FUNCTIONS OF THE COMMISSION

Powers of the Commission.

11. (1) The Commission shall, while performing its functions under section 12, have the powers of a Civil Court trying a suit and in particular, in respect of the following matters, namely:-

(i) summoning and enforcing the attendance of any person from any part of the State and examining him on oath;

(ii) requiring the discovery and production of any document;

(iii) receiving evidence on affidavits;

(iv) requisitioning any public record or copy thereof from any Court or office;

(v) issuing Commissions for the examination of witnesses or documents; and

(vi) any other matter which may be prescribed.

(2) Any proceeding before the Commission shall be deemed to be a judicial proceeding within the meaning of sections 192 and 228 of the Indian Penal Code, 1860 and the Commission shall be deemed to be a Court for the purpose of section 195 of the Code of Criminal Procedure, 1973. Central Act 45 of 1860. Central Act 2 of 1974.

(3) The Commission shall have the power to requisition such information, documents and such assistance as may be required from any department of the Government for the effective implementation of the provisions of this Act.

12. The Commission shall perform the following functions, namely:- Functions of the Commission.

(a) inquire, suo-motu or on a petition presented to it by a victim or by any person on his behalf, into complaint of,-

(i) violation of any rights provided in the Protection of Civil Rights Act, 1955 and the Scheduled Castes and the Scheduled Tribes (Prevention of Atrocities) Act, 1989 and rules thereon or abetment thereof in respect of Scheduled Castes; Central Act 22 of 1955. Central Act 33 of 1989.

(ii) negligence in the Prevention of such violation, by a public servant;

(iii) inquire and recommend to the concerned disciplinary authority to initiate disciplinary action in cases where the Commission is of the view that any public servant has been grossly negligent or grossly indifferent in regard to the discharge of his duties in relation to the protection of the interests of Scheduled Castes;

(b) to investigate and monitor all matters relating to the safeguards provided for the Scheduled Castes under the Constitution of India or under any other law for the time being in force or under any order of the Government and to evaluate the working of such safeguards;

(c) to evaluate the working of various safeguards and civil rights accruing to a person as stipulated in the Protection of Civil Rights Act, 1955 and the Scheduled Castes and the Scheduled Tribes (Prevention of Atrocities) Act, 1989 for the protection of Scheduled Castes and any other laws and orders passed by the Union and State Governments, to investigate and monitor all matters relating to safeguards provided for the Scheduled Castes under the Constitution of India or under any other law;

(d) to make recommendations with a view to ensure effective implementation and enforcement of all safeguards provided to the Scheduled Castes under the Protection of Civil Rights Act, 1955 and the Scheduled Castes and the Scheduled Tribes (Prevention of Atrocities) Act, 1989 and other laws and the rules;

(e) to undertake a review of the implementation of the policies pursued by the Union and the State Governments with respect to the Scheduled Castes;

(f) to look into specific complaints regarding deprivation of rights and safeguards in the interest of the Scheduled Castes;

(g) to enquire into any unfair practice, take decision thereon and recommend to the Government the action to be taken in that matter;

(h) to spread literacy among various sections of society regarding the Protection of Civil Rights Act, 1955 and the Scheduled Castes and the Scheduled Tribes (Prevention of Atrocities) Act, 1989 and to promote awareness of the safeguards available for the protection of these rights through publications, the media, Seminars and other available means;

(i) to conduct studies, research and analysis on the question of avoidance of discrimination against Scheduled Castes;

(j) to suggest appropriate legal and welfare measures in respect of Scheduled Castes to be undertaken by the Government;

(k) to inquire into any unfair practice,-

(i) on receiving a written complaint from any Scheduled Caste woman alleging that she has been subjected to any unfair practice or on a similar complaint from her mother or father or sister or brother or from any organization;

(ii) to cause investigations or inquires to be made by the Commissioner of Social Welfare on issues of importance concerning Scheduled Castes particularly women and issues concerning unfair practice and to report thereon to the Government on the corrective measures to be taken;

(1) the monitoring of the working of laws in force concerning Scheduled Castes women with a view to identifying the areas where the enforcement of laws is not adequately effective or has not been streamlined and recommending executive or legislative measures to be taken;

(m) to invite one or more prominent persons to participate in the meetings of the Commission to advise on such matters as may be necessary;

(n) to encourage the efforts of non-governmental organizations and institutions working in the field of human rights and for the upliftment and betterment of Scheduled Castes;

(o) to make periodical reports at prescribed intervals to the Government;

(p) to exercise such other powers and perform such other functions as may be conferred or enjoined upon it by this Act or the rules made thereunder; and

(q) the recommendations of National Commission for Scheduled Castes will prevail in case of conflicting recommendations on the same issue by the Andhra Pradesh State Commission for Scheduled Castes and the National Commission for Scheduled Castes.

Annual Report.

13. The Commission shall prepare once in every year, in such form at such time as may be prescribed an Annual Report giving a true and full account of its activities during the previous year and copies thereof shall be forwarded to the Government and the Government shall cause the same to be laid before the Legislature of the State along with a Memorandum explaining the action taken or proposed to be taken on its recommendations and the reasons for the non acceptance, if any, of such recommendations.

## CHAPTER - IV
## FINANCE, ACCOUNTS AND AUDIT

14. (1) The Commission shall maintain proper accounts and other relevant records and prepare an annual statement of account in such form and in such manner, as may be prescribed. Accounts and Audit.

(2) The accounts of the Commission shall be audited by the Accountant General, Andhra Pradesh or any other Auditor appointed by him.

15. (1) The Government shall, after due appropriation made by the Andhra Pradesh Legislature by law in this behalf, pay to the Commission by way of grants such sums of money as the Government may think fit for being utilized for the purposes of this Act. Grants by the Government.

(2) The Commission may spend such sums as it thinks fit for performing the functions under this Act and such sums shall be treated as expenditure payable out of the grants referred to in sub-section (1) thereof.

## CHAPTER - V
## MISCELLANEOUS

16. The Government may on the recommendations of the Commission establish a Library, an Information Cell, Research Cell or such other Cells as may be necessary from time to time. Constitution of Cells.

17. The Chairman/Members and employees of the Commission shall be deemed to be public servants within the meaning of section 21 of the Indian Penal Code, 1860. public servants. Central Act No.45 of 1860.

18. (1) The Government may, by notification, make rules for carrying out all or any of the purpose of this Act. Power to make rules.

(2) Every rule made under this Act shall immediately after it is made, be laid before the Legislature of the State, if it is in session and if it is not in session, in the session immediately following for a total period of fourteen days which may be comprised in one session or in two successive sessions, and if, before the expiration of the session in which it is so laid or the session immediately following, the Legislature agrees in making any modifications in the rule or in the annulment of the rule, the rule shall from the date on which the modification or annulment is notified have effect only in such modified form or stand annulled as the case may be, so, however that any such modification or annulment shall be without prejudice to the validity of anything previously done under that rule.

19. If any difficulty arises in giving effect to the provisions of this Act, the Government may, by an order, published in the Andhra Pradesh Gazette, make such provisions not inconsistent with the provisions of this Act as appears to them to be necessary or expedient for removing the difficulty: Power to remove difficulties.

20. (1) The Andhra Pradesh State Commission for Scheduled Castes and Scheduled Tribes Act, 2003, hereby repealed. Repeals and Savings.

(2) On such repeal the provisions of sections 8 and 18 of the Andhra Pradesh General Clauses Act, 1891 shall apply. Act No.9 of 2003

## STATEMENT OF OBJECTS AND REASONS

The Andhra Pradesh State Commission for Scheduled Castes and Scheduled Tribes was constituted by an Act No.9 of 2003 to perform the duties as conferred under article 338 of Constitution of India. The earlier National Commission for Scheduled Castes and Scheduled Tribes was bifurcated into two different Commissions viz., National Commission for Scheduled Castes and National Commission for Scheduled Tribes by the 89th Amendment Act to Constitution in 2003.

The Government of Andhra Pradesh have decided to bifurcate the existing Andhra Pradesh State Commission for Scheduled Castes and Scheduled Tribes into two separate Commissions viz., Andhra Pradesh State Commission for Scheduled Castes and Andhra Pradesh State Commission for Scheduled Tribes. The decision to constitute a separate Commission for Scheduled Castes is taken with an objective of monitoring all the safeguards provided for the Scheduled Castes under constitution or other laws more effectively.

Accordingly, the State Government after careful examination, have decided to make a legislation for constitution of separate Andhra Pradesh State Commission for Scheduled Castes as it is felt necessary to safeguard the interest of Scheduled Castes more effectively.

The bill seeks to achieve the above objects.

**PINIPE VISWARUP**
Minister for Social Welfare

**FINANCIAL MEMORANDUM**

Sub-Section (1) of Section-4 and sub-section (1) & (2) of Section-7 of the Act empowers the Government to carry out the matters specified therein and generally carryout the purposes of Act. About Rs. 164.93 lakhs per Annum towards recurring expenditure is contemplated from the Consolidated Fund of the State for the establishment of Andhra Pradesh State Commission for Scheduled Castes.

**PINIPE VISWARUP**
Minister for Social Welfare

## MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

Clauses 1(3), 3, 4, 7, 11, 12, 13, 14 and 18 of the Bill authorizes the Government to issue Notifications and to make rules in respect of matters specified therein. All such rules so made or notifications issued which are intended to cover matters mostly of procedural nature are to be laid on both the Houses of Legislature of the State and will be subject to any modifications made by the Legislature.

The above provisions of the Bill regarding delegated legislation are thus of a normal type and are/ mainly intended to cover matters of procedure.

**PINIPE VISWARUP**
Minister for Social Welfare

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY**

The Andhra Pradesh State Commission for Scheduled Castes Bill, 2019 after it is passed by both the Houses of Legislature of the State may be reserved by the Governor for the consideration and assent of the President under article 254 (2) of the Constitution of India.

**PINIPE VISWARUP**
Minister for Social Welfare

**P. BALAKRISHNAMACHARYULU,**
Secretary to State Legislature (I/c.)

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2019, డిసెంబర్ 12వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2019లోని 44వ శాసనసభ బిల్లు

**రాష్ట్రములో అనుసూచిత కులముల హితములను పరిరక్షించుటకును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అనుసూచిత కులముల కమీషనును ఏర్పాటు చేయుటకును, అందుకు సంబంధించిన మరియు ఆనుషంగికమైన విషయముల కొరకును నిబంధించుటకైన బిల్లు.**

అనుసూచిత కులములు మరియు అనుసూచిత జనజాతుల కొరకు జాతీయ కమీషన్ ఏర్పాటు కొరకు నిబంధించడానికి 65వ సవరణ చట్టము, 1990 ద్వారా భారత సంవిధానపు 338వ అనుచ్ఛేదము సవరించబడినందుననూ;

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అనుసూచిత కులములు మరియు అనుసూచిత జనజాతుల కమీషన్ చట్టము, 2003, 2003 మే, 25వ తేదీన భారత రాష్ట్రపతి ఆమోదము పొంది, 2003 జూన్, 3వ తేదీన మరియు అప్పటి నుండి అమలులోనికి తీసుకొనిరాబడినందుననూ;

అనుసూచిత కులముల జాతీయ కమీషన్‌కు అదనముగా, అనుసూచిత జనజాతులకు విడిగా జాతీయ కమీషన్‌ను ఏర్పాటు చేయడానికి, సంవిధానపు 89వ సవరణ చట్టము, 2003చే భారత సంవిధానమునకు 338ఏ కొత్త అనుచ్ఛేదము చొప్పించబడినందుననూ;

అందుచేత, ఇపుడు రాష్ట్ర ప్రభుత్వము, సంవిధానపు 338వ అనుచ్ఛేదముతో ఏకరూపతగా అనుసూచిత కులములకు విడిగా ఒక కమీషన్‌ను ఏర్పాటు చేయడానికి ఉద్దేశిస్తున్నందుననూ, మరియు ఆంధ్రప్రదేశ్ అనుసూచిత కులములు మరియు అనుసూచిత జనజాతుల కమీషన్ చట్టము, 2003ను రద్దుచేయడం ద్వారా సంవిధానపు 338ఏతో ఏకరూపతగా అనుసూచిత జనజాతులకు విడిగా కమీషన్‌ను ఏర్పాటు చేయడానికి ఉద్దేశిస్తున్నందుననూ;

భారత ప్రజారాజ్యపు డెబ్బైయవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన మండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

## అధ్యాయము - I

## ప్రారంభిక

సంగ్రహనామము, విస్తరణ, ప్రారంభము మరియు వర్తింపు.

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అనుసూచిత కులముల కమీషను చట్టము, 2019 అని పేర్కొనవచ్చును.

(2) ఇది, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతటికిని విస్తరించవలెను.

(3) ఇది, రాష్ట్ర ప్రభుత్వము ఆంధ్రప్రదేశ్ గెజెట్‌లో అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోనికి రావలెను.

నిర్వచనములు.

2. ఈ చట్టములో సందర్భమునుబట్టి అర్థము వేరుగా ఉన్ననే తప్ప,--

(ఎ) "ఛైర్మన్" అనగా 5వ పరిచ్ఛేదము క్రింద నియమించబడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అనుసూచిత కులముల కమీషను యొక్క ఛైర్మన్ అని అర్థము;

(బి) "కమీషను" అనగా 3వ పరిచ్ఛేదము క్రింద ఏర్పాటు చేయబడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అనుసూచిత కులముల కమీషను అని అర్థము;

(సి) "సివిలు హక్కులు" అనగా భారత సంవిధానము యొక్క 17వ అనుచ్ఛేదము ద్వారా అంటరానితనము నిర్మూలన కారణముగా ఒక వ్యక్తికి లభించు ఏదేని హక్కు అని అర్థము;

(డి) "అశక్తతలు" అనగా భారత సంవిధానము యొక్క 15(2)వ అనుచ్ఛేదములో నిబంధించబడిన అశక్తతలని అర్థము;

(ఇ) "ప్రభుత్వము" అనగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము అని అర్థము;

(ఎఫ్) "అధిసూచన" అనగా ఆంధ్రప్రదేశ్ గెజెటులో ప్రచురించబడిన అధిసూచన అని అర్థము మరియు "అధిసూచిత" అను పదమును తదనుసారముగా అన్వయించుకొనవలెను;

(జి) "విహితపరచబడిన" అనగా ఈ చట్టము క్రింద ప్రభుత్వము చేసిన నియమములచే విహితపరచబడిన అని అర్థము;

(హెచ్) "అనుసూచిత కులములు" అను పదమునకు భారత సంవిధానము యొక్క 366వ అనుచ్ఛేదపు ఖండము (24) క్రింద దానికి ఒసగబడిన అర్థమునే కలిగి ఉండవలెను;

## అధ్యాయము - II

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అనుసూచిత కులముల కమీషను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అనుసూచిత కులముల కమీషను ఏర్పాటు.

3. (1) ఈ చట్టము క్రింద ఒసగబడిన అధికారములను వినియోగించుటకును మరియు అప్పగించబడిన కృత్యములను నిర్వర్తించుటకును, ప్రభుత్వము అధిసూచన ద్వారా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అనుసూచిత కులముల కమీషను అని పిలువబడు ఒక శాశ్వత సంస్థను ఏర్పాటు చేయవచ్చును.

(2) కమీషను శాశ్వత ఉత్తరాధికారమును, సామాన్య మొహరును కలిగిఉండి, ఈ చట్టపు నిబంధనలకు మరియు దానిక్రింద చేసిన నియమములకు లోబడి, ఆస్తిని ఆర్జించు, కలిగియుండు మరియు వ్యయనము చేయు మరియు కాంట్రాక్టులు చేసుకొను అధికారములతో నిగమిత సంస్థగా ఉండవలెను. మరియు సదరు పేరుతో దావా వేయవచ్చును మరియు దానిపై దావా వేయబడవచ్చును.

(3) కమీషను యొక్క ప్రధాన కార్యాలయము విజయవాడ/ అమరావతినందు ఉండవలెను మరియు ప్రభుత్వము అధిసూచన ద్వారా కమీషను యొక్క ప్రధాన కార్యాలయమును ఆయా సమయములందు, అవసరమైనట్టి ఇతర స్థలములో ఉండవలెనని నిర్ధిష్టపరచవచ్చును.

కమీషను యొక్క సంరచన.

4. (1) కమీషను ఈ క్రింది సభ్యులతో కూడి ఉండవలెను,-

(ఎ) ఛైర్మను, ఈయన అనుసూచిత కులమునకు చెందిన ప్రముఖ వ్యక్తి అయి ఉండి ప్రభుత్వముచే నియమింపబడవలెను; మరియు

(బి) అనుసూచిత కులముల యొక్క న్యాయం కోసము పాటుపడి నిస్వార్ధ సేవా చరిత్ర కలిగి మరియు సామర్ధ్యము, నమ్మకము కలిగియున్న అనుసూచిత కులములకు చెందిన వ్యక్తుల నుండి ప్రభుత్వముచే నియమించబడు ఐదుగురికి మించని సభ్యులు వీరిలో ఒకరు మహిళా సభ్యురాలు ఉండునట్లు ప్రభుత్వం నియమించవలెను.

కమీషను యొక్క సమావేశములు.

5. (1) కమీషను సాధారణ సమావేశములను విహితపరచబడునట్టి స్థలములలో మరియు అట్టి అంతరావధులలో నిర్వహించవలెను, ఛైర్మను ఏదేని అత్యవసర కార్యకలాపమును నెరవేర్చుట కొరకు ఎప్పుడైనను సమావేశములను ఏర్పాటుచేయవచ్చును.

(2) సమావేశమునకు కోరముగా ఏర్పడుటకు అవసరమైన సభ్యుల సంఖ్య మరియు అనుసరించవలసిన ప్రక్రియ విహితపరచబడునట్లుగా ఉండవలెను.

(3) కార్యదర్శి, ఆయా సమయములందు కమీషను సమావేశములను ఏర్పాటుచేయవలెను.

ఛైర్మను మరియు సభ్యుల పదవీ కాలావధి, సేవా షరతులు.

6. (1) ఛైర్మను లేక సభ్యులు, నియమముల క్రింద అట్లు కొనసాగుటకు అన్యథా అనర్హులైననే తప్ప, అతడు/ఆమె పదవిని చేపట్టిన తేదీ నుండి మూడు సంవత్సరముల కాలావధి వరకు లేదా అతడు/ఆమెకు అరవై ఐదు సంవత్సరముల వయస్సు వచ్చునంతవరకు, వీటిలో ఏది ముందు అయితే అంతవరకు పదవిలో ఉందురు, మరియు రెండవ కాలావధికి మాత్రమే పునర్నియామకమునకు అర్హులై ఉండవలెను.

(2) ఛైర్మను లేదా సభ్యుడు అతడు/ఆమె చేవ్రాలుతో ప్రభుత్వమునకు వ్రాతపూర్వకముగా ప్రభుత్వమునకు తెలియజేయుట ద్వారా పదవికి రాజీనామా చేయవచ్చును, అయితే, ప్రభుత్వము దానిని ఆమోదించునంతవరకు లేదా అతడు/ఆమె ఉత్తరాధికారి నియమించబడునంతవరకు అతడు/ఆమె పదవియందు కొనసాగవలెను.

(3) ఉప-పరిచ్ఛేదము (2) క్రింద అట్లు నియమించబడిన ఉత్తరాధికారులు, అతని/ఆమె పూర్వాధికారి పదవీ కాలావధిలో మిగిలి ఉన్న కాలావధి వరకు లేదా అతడు/ఆమెకు అరవై ఐదు సంవత్సరముల వయస్సు వచ్చునంతవరకు, వీటిలో ఏది ముందు అయితే అంతవరకు మాత్రమే ఆ పదవిని కలిగి ఉండవలెను.

(4) ప్రభుత్వము ఈ క్రింది సందర్భములలో, అనగా సభ్యుడు,--

(ఎ) అనున్ముక్త దివాలాదారైనచో;

(బి) ప్రభుత్వ అభిప్రాయములో నీతిబాహ్యతతో కూడిన అపరాధమునకు దోషస్థాపితుడై, కారాగారవాస శిక్షకు గురియైనచో;

(సి) మతిస్థిమితము లేనివాడై ఉండి, సమర్థ న్యాయస్థానముచే అట్లు ప్రఖ్యానించబడినపుడు;

(డి) వ్యవహరించుటకు నిరాకరించినచో లేక వ్యవహరించుటకు అశక్తుడైనచో;

(ఇ) హాజరుకాకుండుటకు కమీషను నుండి అనుమతిని పొందకుండా, దాని మూడు వరుస సమావేశములకు హాజరుకానిచో;

(ఎఫ్) ప్రభుత్వ అభిప్రాయములో, పదవిలో కొనసాగించుట వలన, రాష్ట్రములోని అనుసూచిత కులముల లేక ప్రజల హితములకు భంగకరముగా పదవిని దుర్వినియోగపరచినచో ఆ సభ్యుడిని పదవి నుండి తొలగించవచ్చును:

అయితే, ఈ విషయములో ఆ వ్యక్తికి విన్నవించుకొనుటకు అవకాశమిచ్చిననే తప్ప ఈ ఖండము క్రింద ఏ-వ్యక్తినీ పదవి నుండి తొలగించరాదు.

కమీషను యొక్క అధికారులు మరియు ఇతర ఉద్యోగుల నియామకము.

7. (1) ప్రభుత్వము, ప్రభుత్వ సంయుక్త కార్యదర్శి హోదా కంటే తక్కువకాని హోదా గల ప్రభుత్వ అధికారిని కార్యదర్శిగాను మరియు కమీషను కృత్యములను సమర్థవంతముగా నిర్వహించుటకు అవసరమగునట్టి ఇతర అధికారులను మరియు ఉద్యోగులను నియమించవచ్చును.

(2) కమీషను ప్రయోజనముల నిమిత్తము నియమించబడిన కార్యదర్శికి, అధికారులు మరియు ఇతర ఉద్యోగులకు చెల్లించవలసిన జీతములు, భత్యములు మరియు వారి ఇతర సేవా షరతులు మరియు నిబంధనలు విహితపరచబడునట్లుగా ఉండవలెను.

(3) కార్యదర్శి, కమీషను యొక్క ముఖ్య కార్యనిర్వహణాధికారిగా ఉండవలెను మరియు విహితపరచబడునట్టి అధికారములను వినియోగించవలెను మరియు అట్టి కృత్యములను నిర్వర్తించవలెను.

8. ఛైర్మను మరియు సభ్యులకు చెల్లించవలసిన జీతములు మరియు భత్యములు వారి పదవుల హోదాలకు మరియు గౌరవమునకు తగినట్లుగా ఉండవలెను మరియు 7వ పరిచ్ఛేదములో పేర్కొనిన అధికారులకు మరియు ఇతర ఉద్యోగులకు చెల్లించే జీతములు, భత్యములు మరియు పింఛనులతో సహా పాలనా వ్యయములను 15వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1)లో పేర్కొనిన గ్రాంట్ల నుండి చెల్లించవలెను. జీతములు మరియు భత్యములను గ్రాంటుల నుండి చెల్లించవలసి యుండుట.

9. కమీషను యొక్క ఏ చర్యగాని లేదా ప్రొసీడింగుగాని ఆ కమీషనులో ఏదేని ఖాళీ ఉన్నదను లేక దాని ఏర్పాటులో ఏదేని లోపమున్నదను కారణమున మాత్రమే శాసనమాన్యత కోల్పోరాదు. ఖాళీలు మొదలైన వాటివలన కమీషను ప్రొసీడింగులు శాసనమాన్యతను కోల్పోకుండుట.

10. (1) ఛైర్మను తాను సబబని తలచునట్టి సమయమందు మరియు అట్టి స్థలములో అవసరమైనపుడెల్లను కమీషను సమావేశము కావలెను. కమీషన్‌చే క్రమబద్ధం చేయబడు ప్రక్రియ.

(2) కమీషను తన ప్రక్రియను క్రమబద్ధం చేసుకొనవలెను.

(3) కమీషను యొక్క అన్ని ఉత్తర్వులు మరియు నిర్ణయములు, కార్యదర్శి లేక ఈ విషయములో కార్యదర్శిచే ప్రాధికారమీయబడిన కమీషను యొక్క ఎవరేని ఇతర అధికారి సంతకముచే అధిప్రమాణీకరించబడవలెను.

## అధ్యాయము-III

## కమీషను యొక్క అధికారములు మరియు కృత్యములు

11. (1) కమీషను, 12వ పరిచ్ఛేదము క్రింద తన కృత్యములను నిర్వర్తించునపుడు, ప్రత్యేకించి ఈ క్రింది విషయములకు సంబంధించి, సివిలు న్యాయస్థానము ఒక దావాను విచారణ చేయునప్పుడు కలిగియుండు అధికారములనే కలిగి ఉండవలెను, అవేవనగా:- కమీషను యొక్క అధికారములు.

(i) రాష్ట్రములోని ఏదేని భాగము నుండి ఎవరేని వ్యక్తిని సమనుచేసి, హాజరగునట్లు చూచుట మరియు అతనిచే ప్రమాణము చేయించి పరీక్షించుట;

(ii) ఏదేని దస్తావేజును కనుగొని మరియు సమర్పించవలసినదని కోరుట;

(iii) అఫిడవిట్లపై సాక్ష్యము స్వీకరించుట;

(iv) ఏదేని న్యాయస్థానము లేదా కార్యాలయము నుండి ఏదేని పబ్లికు రికార్డును లేదా దాని యొక్క ప్రతిని కోరుట;

(v) సాక్షులను లేదా దస్తావేజులను పరీక్షించుటకై కమీషనులను జారీచేయుట; మరియు

(vi) విహితపరచబడునట్టి ఏదేని ఇతర విషయము.

(2) కమీషను సమక్షమునగల ఏదేని ప్రొసీడింగును భారత శిక్షాస్మృతి, 1860 యొక్క 192 మరియు 228వ పరిచ్ఛేదముల అర్థములోపల న్యాయిక ప్రొసీడింగుగా భావించబడవలెను మరియు క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1973 యొక్క 195వ పరిచ్ఛేదము యొక్క ప్రయోజనము నిమిత్తము కమీషనును న్యాయస్థానముగా భావించవలెను.

1860లోని 45వ కేంద్ర చట్టము. 1974లోని 2వ కేంద్ర చట్టము.

(3) కమీషను, ఈ చట్టము యొక్క నిబంధనలను సమర్థవంతంగా అమలు చేయుటకు ప్రభుత్వము యొక్క ఏదేని శాఖ నుండి అవసరమైనట్టి సమాచారమును దస్తావేజును మరియు అట్టి ఇతర సహాయమును కోరుటకు హక్కు కలిగిఉండవలెను.

కమీషను యొక్క కృత్యములు.

12. కమీషను ఈ క్రింది కృత్యములను నిర్వర్తించవలెను, అవేవనగా:-

(ఎ) అది స్వయముగా లేక వ్యధితుడు లేక అతని తరఫున ఎవరేని వ్యక్తి పిటీషను సమర్పించిన మీదట ఈ క్రింది ఫిర్యాదుల విషయములో విచారణ చేయుట,-

(i) సివిలు హక్కుల రక్షణ చట్టము, 1955 మరియు అనుసూచిత కులములు మరియు అనుసూచిత జనజాతుల (అత్యాచారముల నివారణ) చట్టము, 1989 మరియు వాటి క్రింద చేయబడిన నియమములలో పొందుపరచిన అనుసూచిత కులములకు సంబంధించి ఏవేని హక్కుల ఉల్లంఘన లేక వాటిని ప్రేరేపించుట;

1955లోని 22వ కేంద్ర చట్టము 1989లోని 33వ కేంద్ర చట్టము.

(ii) అట్టి ఉల్లంఘనను నిరోధించుటలో పబ్లికు సేవకుడు నిర్లక్ష్యం వహించుట;

(iii) అనుసూచిత కులముల హితముల పరిరక్షణకు సంబంధించి ఎవరేని పబ్లికు సేవకుడు తన కర్తవ్యములను నిర్వర్తించుటలో విపరీతమైన నిర్లక్ష్యము లేదా విపరీతమైన ఉదాసీనవైఖరి కనబరచినట్లు కమీషను అభిప్రాయపడిన సందర్భములలో, క్రమశిక్షణా చర్యను ప్రారంభించుటకు విచారణ జరిపి సంబంధిత క్రమశిక్షణా ప్రాధికారికి సిఫారసు చేయుటకు;

(బి) భారత సంవిధానము క్రింద లేదా తత్సమయమున అమలులో ఉన్న ఏదేని ఇతర శాసనము లేదా ప్రభుత్వముచే జారీచేయబడిన ఏదేని ఉత్తర్వు క్రింద అనుసూచిత కులములకు సమకూర్చిన రక్షణల గురించి దర్యాప్తు జరుపుట, మరియు అట్టి రక్షణల పనితీరును పర్యవేక్షించుట;

(సి) సివిలు హక్కుల రక్షణ చట్టము, 1955 మరియు అనుసూచిత కులములు, అనుసూచిత జనజాతులు (అత్యాచారముల నివారణ) చట్టము, 1989 క్రింద కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వములచే జారీచేయబడిన ఏవేని ఇతర శాసనములు మరియు ఉత్తర్వుల ద్వారా అనుసూచిత కులముల రక్షణ కొరకు మరియు ఎవరేని వ్యక్తి పొందుతున్న రక్షణలు మరియు సివిలు హక్కుల విషయమును గురించి సమీక్షించుట మరియు భారత సంవిధానము లేక ఏదేని ఇతర శాసనము క్రింద అనుసూచిత కులములకు సమకూర్చిన రక్షణలకు సంబంధించి అన్ని విషయములలో దర్యాప్తు చేయుట మరియు పర్యవేక్షించుట;

(డి) సివిలు హక్కుల రక్షణ చట్టము, 1955 మరియు అనుసూచిత కులములు, అనుసూచిత జనజాతుల (అత్యాచారముల నివారణ) చట్టము, 1989, ఇతర శాసనములు మరియు నియమముల క్రింద అనుసూచిత కులములకు సంబంధించి అన్ని రక్షణలను సమర్ధవంతముగా అమలుపరచుటకు మరియు అమలులోనికి తెచ్చుటకు సిఫారసులు చేయుట;

(ఇ) అనుసూచిత కులములకు సంబంధించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వములు అనుసరించు విధానముల అమలును పునరీక్షించుట;

(ఎఫ్)అనుసూచిత కులముల హితము దృష్ట్యా వారి హక్కులను మరియు సంరక్షణలను హరించుటకు సంబంధించిన నిర్దిష్టమైన ఫిర్యాదులను పరిశీలించుట;

(జి) ఏదేని అనుచిత పద్ధతి విషయములో విచారణ చేయుటకు, దానిపై నిర్ణయము తీసుకొనుటకు మరియు ఆ విషయములో తీసుకొనదగు చర్య గురించి ప్రభుత్వమునకు సిఫారసు చేయుట;

(హెచ్) సివిలు హక్కుల రక్షణ చట్టము, 1955కు సంబంధించి సమాజములోని అనేక తరగతులయందు అక్షరాస్యతను వ్యాప్తిగావించేందుకు మరియు అనుసూచిత కులములు మరియు అనుసూచిత జనజాతులు (అత్యాచారముల నివారణ) చట్టము, 1989 మరియు ఈ హక్కుల రక్షణకు లభ్యమైన సంరక్షణ చర్యల విషయంలో ప్రచురణలు, ప్రసార మాధ్యమములు, సెమినార్లు మరియు ఇతర లభ్యమైన సాధనముల ద్వారా జాగృతిని పెంపొందించడానికి;

(ఐ) అనుసూచిత కులముల పట్ల వివక్షతను తొలగించుటకు అధ్యయనములు, పరిశోధన మరియు విశ్లేషణలను జరుపుట;

(జె) అనుసూచిత కులములకు సంబంధించి ప్రభుత్వము తీసుకొనదగు సముచితమైన శాసనిక మరియు సంక్షేమ చర్యలను సూచించుట;

(కె) ఈ క్రింది ఏదేని అనుచిత ప్రవర్తన విషయములో,

(i) ఎవరేని అనుసూచిత కులముల మహిళ తనపై అనుచిత ప్రవర్తన జరిగినదని లేక ఆమె తల్లి, తండ్రి, సోదరి, సోదరుడు లేక ఏదేని వ్యవస్థ నుండి అటువంటి వ్రాతమూలకమైన ఫిర్యాదు అందిన మీదట;

(ii) అనుసూచిత కులములు, ముఖ్యముగా, అనుసూచిత కులములకు చెందిన మహిళలకు సంబంధించిన ముఖ్యమైన సమస్యలపైన మరియు అనుచిత చర్యలకు సంబంధించి సాంఘిక సంక్షేమ కమీషనరు దర్యాప్తులు, విచారణలు జరిపించుటకు మరియు వాటి విషయములో తీసుకొనదగు సంస్కరణ చర్యలపై ప్రభుత్వమునకు నివేదించుటపై,

-విచారణ జరుపుట;

(ఎల్) సంబంధిత అనుసూచిత కులముల మహిళలకు అమలులో ఉన్న శాసనముల పర్యవేక్షణ తగినంత సమర్థవంతంగా జరుగని ప్రాంతములను గుర్తించేందుకు లేదా అవి సాఫీగా జరిగేటట్లు చూడడానికి మరియు తీసుకొనదగు కార్యనిర్వాహక లేదా శాసనాత్మక చర్యలు సిఫారసుచేయుట;

(ఎమ్) అవసరమగునట్టి విషయములపై సలహాలిచ్చుటకుగాను కమీషను సమావేశములలో పాల్గొను నిమిత్తం ఒకరు లేదా అంతకంటే ఎక్కువ మంది ప్రముఖ వ్యక్తులను ఆహ్వానించుట;

(ఎన్) మానవ హక్కుల మరియు అనుసూచిత కులముల ఉద్ధరణ మరియు వారి స్థితిగతులను మెరుగుపరచుటకై పాటుపడుతున్న ప్రభుత్వేతర సంస్థలు మరియు వ్యవస్థల కృషిని ప్రోత్సహించుట;

(ఒ) విహితపరచబడిన అంతరావధులలో ప్రభుత్వమునకు నియతకాలిక నివేదికలను అందజేయుట;

(పి) ఈ చట్టము ద్వారా లేదా అందుచేయబడిన నియమముల క్రింద దానిపై ఒసగబడు లేదా దానిచే విధించబడునట్టి ఇతర అధికారములను వినియోగించుటకు మరియు అట్టి కృత్యముల నిర్వర్తనకు; మరియు

(క్యూ) అనుసూచిత కులములకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమీషన్ మరియు అనుసూచిత కులములకు జాతీయ కమీషన్ ఒకే వివాదము విషయములో పొసగని సిఫారసుల సందర్భములో, అనుసూచిత కులముల జాతీయ కమీషన్ యొక్క సిఫారసులు అమలులో కొనసాగుతాయి.

13. కమీషను, గత సంవత్సరములోని తమ కార్యకలాపముల యొక్క వాస్తవమైన మరియు పూర్తి వివరములతో కూడిన వార్షిక నివేదికను విహితపరచబడునట్టి ప్రరూపములోను మరియు అట్టి సమయములోను ఏడాదికొకసారి తయారుచేసి, దాని ప్రతులను ప్రభుత్వమునకు పంపవలెను. ప్రభుత్వము, అట్టి సిఫారసుల మీద తీసుకొన్న లేదా తీసుకొనుటకు ప్రతిపాదించిన చర్యను మరియు అట్టి సిఫారసులను అంగీకరించకుండుటకుగల కారణములు, ఏవైనా ఉన్నచో వాటిని వివరిస్తూ ఒక వివరణతోపాటు వాటిని రాష్ట్ర శాసనమండలి సమక్షంలో ఉంచవలెను. వార్షిక నివేదిక.

## అధ్యాయము - IV

## ఆర్థిక విషయములు, లెక్కలు మరియు ఆడిటు.

14. (1) కమీషను, సరియగు లెక్కలను మరియు వాటికి సంబంధించిన ఇతర రికార్డులను నిర్వహించవలెను మరియు లెక్కలకు సంబంధించిన వార్షిక వివరణను విహితపరచబడునట్టి ప్రరూపములోను మరియు అట్టి రీతిలోను తయారుచేయవలెను. లెక్కలు మరియు ఆడిటు.

(2) కమీషన్ యొక్క లెక్కలు ఆంధ్రప్రదేశ్ అకౌంటెంటు జనరలు లేదా ఆయనచే నియమించబడిన ఎవరేని ఇతర ఆడిటరుచే ఆడిటు చేయబడవలెను.

15. (1) ప్రభుత్వము, ఈ విషయమై శాసనము ద్వారా ఆంధ్రప్రదేశ్ శాసనమండలి తగురీతిగా వినియోజనము చేసిన తరువాత, ఈ చట్టపు ప్రయోజనముల నిమిత్తము వినియోగించుటకు తాను సబబని తలచునట్టి డబ్బు మొత్తములను గ్రాంట్ల రూపములో కమీషనుకు చెల్లించవలెను. ప్రభుత్వముచే గ్రాంట్లు.

(2) కమీషను, ఈ చట్టము క్రింది కృత్యములను నిర్వర్తించుటకు తాను సబబని తలచునట్టి మొత్తములను ఖర్చుచేయవచ్చును మరియు అట్టి మొత్తములు ఉప-పరిచ్ఛేదము (1)లో పేర్కొనిన గ్రాంట్ల నుండి చెల్లించదగు వ్యయముగా పరిగణించవలెను.

## అధ్యాయము - V

## వివిధ విషయములు

విభాగముల ఏర్పాటు.

16. ప్రభుత్వము, కమీషను సిఫారసులపై ఒక గ్రంథాలయమును, సమాచార విభాగమును, పరిశోధనా విభాగమును లేక ఆయా సమయములందు అవసరమగునట్టి ఇతర విభాగములను స్థాపించవచ్చును.

పబ్లికు సేవకులు. 1860లో 45వ కేంద్ర చట్టము.

17. కమీషను యొక్క ఛైర్మను/ సభ్యులు మరియు ఉద్యోగులు భారత శిక్షా స్మృతి, 1860 యొక్క 21వ పరిచ్ఛేదపు అర్థములో పబ్లికు సేవకులుగా భావించబడవలెను.

నియమములు చేయుటకు అధికారము.

18. (1) ఈ చట్టపు ప్రయోజనములన్నీ లేక వాటిలో వేటినైననుగాని నెరవేర్చుటకు ప్రభుత్వము అధిసూచన ద్వారా నియమములు చేయవచ్చును.

(2) ఈ చట్టము క్రింద చేసిన ప్రతి నియమమును దానిని చేసిన వెంటనే అప్పుడు రాష్ట్ర శాసనమండలి సమావేశమునందున్నచో ఆ సమావేశములోను, అది సమావేశములో లేనిచో వెనువెంటనే వచ్చు సమావేశములోను, దాని సమక్షమున మొత్తము పదునాలుగు దినముల కాలావధిపాటు ఉంచవలెను. ఆ కాలావధి ఒకే సమావేశములో గాని వరుసగావచ్చు రెండు సమావేశములలోగాని చేరియుండవచ్చును. అట్లు దానిని ఉంచిన సమావేశమునగాని దాని తరువాతి సమావేశము ముగియు లోపల శాసనమండలి ఆ నియమములో ఏదేని మార్పుచేయుటకు లేక ఆ నియమమును రద్దు చేయుటకు అంగీకరించినచో, ఆ మార్పు లేక రద్దు అధిసూచించబడిన తేదీ నుండి, ఆ నియమము అట్లు మార్పు చేయబడిన రూపంలో మాత్రమే అమలు కలిగియుండును లేదా సందర్భానుసారమ్ముగా రద్దగును. అయినప్పటికినీ, ఏదేని అట్టి మార్పుగాని లేదా రద్దుగాని ఆ నియమము క్రింద అంతకు పూర్వము చేయబడిన దేని శాసనమాన్యతకైనను భంగము కలిగించదు.

చిక్కులు తొలగించుటకు అధికారము.

19. ఈ చట్టము యొక్క నిబంధనలను అమలుపరచుటలో ఏదేని చిక్కు ఉత్పన్నమైనచో ప్రభుత్వము, ఈ చట్టపు నిబంధనలకు అసంగతముగా లేని సదరు చిక్కును తొలగించు నిమిత్తము అవసరమని లేదా ఆవశ్యకమని తమకు తోచునట్టి నిబంధనలు ఉత్తరువు ద్వారా ఆంధ్రప్రదేశ్ గెజెటులో ప్రచురించవచ్చును:

రద్దు మరియు వ్యావృత్తులు.

20. (1) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అనుసూచిత కులములు మరియు అనుసూచిత జనజాతుల కమీషను చట్టము, 2003ను ఇందుమూలముగా రద్దు చేయడమైనది.

(2) అట్లు రద్దుఅయిన మీదట, ఆంధ్రప్రదేశ్ సాధారణ ఖండముల చట్టము, 1891 యొక్క పరిచ్ఛేదములు 8 మరియు 18 యొక్క నిబంధనలు వర్తిస్తాయి.

## ఉద్దేశాలు-కారణాలు

భారత సంవిధానములోని 338వ అనుచ్ఛేదము క్రింద ఒసగబడిన కర్తవ్యములను నిర్వర్తించుటకుగాను, 2003లో 9వ చట్టము ద్వారా అనుసూచిత కులములు మరియు అనుసూచిత జనజాతుల కొరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమీషన్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. 2003లో సంవిధానమునకు 89వ సవరణ చట్టము ద్వారా లోగడ అనుసూచిత కులములు మరియు అనుసూచిత జనజాతుల కొరకు జాతీయ కమీషన్‌ను రెండు వేరువేరు కమీషన్లుగా అంటే 'అనుసూచిత కులముల కొరకు జాతీయ కమీషన్' మరియు 'అనుసూచిత జనజాతుల కొరకు జాతీయ కమీషన్'గా విభజించడమైనది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, ప్రస్తుతమున్న అనుసూచిత కులములు మరియు అనుసూచిత జనజాతుల కొరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమీషన్‌ను రెండు వేరువేరు కమీషన్లుగా అంటే అనుసూచిత కులముల కొరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమీషన్ మరియు అనుసూచిత జనజాతుల కొరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమీషన్‌గా విభజించాలని నిర్ణయించింది. సంవిధానము లేదా ఇతర శాసనముల క్రింద అనుసూచిత కులముల కొరకు కల్పించిన అన్ని రక్షణలను మరింత సమర్ధవంతముగా పర్యవేక్షించే ఉద్దేశముతో అనుసూచిత కులముల కొరకు ఒక ప్రత్యేక కమీషన్‌ను ఏర్పాటు చేయాలన్న నిర్ణయాన్ని తీసుకోవడం జరిగింది.

ఆ ప్రకారంగా, రాష్ట్ర ప్రభుత్వము జాగ్రత్తగా పరిశీలించిన తరువాత, అనుసూచిత కులముల ప్రయోజనాలను మరింత సమర్ధవంతముగా సంరక్షించవలసిన అవసరమున్నదని భావించినందున, ప్రస్తుతమున్న చట్టమును అనగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అనుసూచిత కులములు మరియు అనుసూచిత జనజాతుల కమీషన్ చట్టము, 2003 (2003లో 9వ చట్టము)ను రద్దు చేయుట ద్వారా అనుసూచిత కులముల కొరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమీషన్‌ను ప్రత్యేకముగా ఏర్పాటు చేయుటకై ఒక శాసనమును చేయాలని నిర్ణయించింది.

ఈ బిల్లు పై లక్ష్యాలను సాధించుటకు ఉద్దేశిస్తున్నది.

**పినిపే విశ్వరూప్,**

సాంఘీక సంక్షేమ శాఖమంత్రి.

ఆర్థిక వివరణ

చట్టపు 4వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) మరియు 7వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదములు (1) మరియు (2)లు, అందు నిర్దిష్టపరచబడిన విషయములను నెరవేర్చుటకు మరియు సాధారణముగా చట్టపు ప్రయోజనములను నెరవేర్చు నిమిత్తము ప్రభుత్వమునకు ప్రాధికారమిచ్చుచున్నది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అనుసూచిత కులముల కమీషన్ స్థాపనకు రాష్ట్ర సంచిత నిధి నుండి అవృత వ్యయము నిమిత్తము సంవత్సరమునకు రూ.164.93 లక్షలు కేటాయించడం జరుగుతుంది.

పినిపే విశ్వరూప్,
సాంఘీక సంక్షేమ శాఖమంత్రి.

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ.

బిల్లులోని ఖండములు 1(3), 3, 4, 7, 11, 12, 13, 14, మరియు 18లలో మరియు అందులో నిర్దిష్టపరచిన విషయముల కొరకు అధిసూచన జారీచేయుటకు మరియు సాధారణముగా ఈ చట్టము యొక్క ప్రయోజనములను నెరవేర్చుటకు ప్రభుత్వమునకు ప్రాధికారమిచ్చుచున్నవి.

ప్రదత్త శాసన నిర్మాణమునకు సంబంధించిన బిల్లులోని పై నిబంధన సాధారణమైనవి మరియు ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశింపబడినవి.

పినిపే విశ్వరూప్,
సాంఘీక సంక్షేమ శాఖమంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళి లోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అనుసూచిత కులముల కమీషను బిల్లు, 2019ని రాష్ట్ర శాసన మండలి ఆమోదించిన పిమ్మట, గవర్నరు భారత సంవిధానము లోని 254(2)వ అనుచ్ఛేదము క్రింద రాష్ట్రపతి పర్యాలోచన మరియు అనుమతి కొరకు ప్రత్యేకించవలెను.

**పినిపే విశ్వరూప్,**
సాంఘిక సంక్షేమ శాఖమంత్రి.

**పి. బాలకృష్ణమాచార్యులు,**
రాష్ట్ర శాసనమండలి కార్యదర్శి (ఇన్‌ఛార్జి).

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.